
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, జనవరి 5, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు: నవీన్‌రావుపై ప్రశ్నల వర్షం



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావును 8 గంటల పాటు విచారించిన సిట్ సిట్ విచారణకు సహకరించానన్న నవీన్ రావుమరల రావాలని చెప్పలేదని వెల్లడిడివైజ్‌లు ఉపయోగించి ఫోన్ ట్యాపింగ్ చేశానన్నది అవాస్తవమన్న నవీన్ రావుతెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు నిన్న రెండోసారి విచారించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు ఆయనను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. గతంలో 2024 సెప్టెంబర్‌లో మూడు గంటల పాటు విచారించిన సిట్, ఈసారి దాదాపు ఎనిమిది గంటల పాటు నిరంతరంగా ప్రశ్నలు అడిగింది.



పోలీసు అధికారుల తీరుపై

## తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు

ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో

వివరాలు సమర్పించాలన్న హైకోర్టు తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

## గ్రోక్‌పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

'గ్రోక్' ఏఐతో అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం సీరియస్

ఎలాన్ మస్క్ 'ఎక్స్' యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్

నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామన్న యాజమాన్యం



## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ ని మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం

నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు

తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం

వెనెజువెలా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం

చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు



# కృష్ణా నీళ్లపై అసత్యాల రాజకీయం



ప్రాజెక్టులపై నిర్లక్ష్యానికి కాంగ్రెస్ కుట్రే కారణం: హరీశ్‌రావు

అసెంబ్లీలో సీఎం చెప్పింది వాస్తవాలు కావని బీఆర్ఎస్ ఆరోపణ

తెలంగాణ జలహక్కులను తాకట్టు పెట్టిందని కాంగ్రెస్‌పై విమర్శలు

పాలమూరు, నల్లగొండకు అన్యాయం జరిగినదీ విభజన కాలంలోనేనన్న వాదన

కృష్ణాగోదావరి అంశాల్లో లోపాయికారి ఒప్పందాలపై అనుమానాలు

ప్రాజెక్టుల నిర్వాహణలో కక్షపూరిత వైఖరి ఉందన్న ఆరోపణ

కాంగ్రెస్ పాలన వల్లే నేటి నీటి సమస్యలంటూ విమర్శ

హైదరాబాద్, జనవరి 4: కృష్ణా జలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వాస్తవాలను వక్రీకరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు నష్టం కలిగించిన నిర్ణయాల వెనుక కాంగ్రెస్ పాత్రే ఉందని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న నిర్ణయాలతోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని, కీలక ప్రాజెక్టులకు చట్టపరమైన రక్షణ కల్పించడంలో అప్పటి పాలకులు విఫలమయ్యారని చెప్పారు. పాలమూరురంగారెడ్డి, డిండి వంటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ తన తప్పులను దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం కాళేశ్వరం సహా ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టుల అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ రైతుల ప్రయోజనాలను పక్కనపెడుతోందన్నారు. కాంగ్రెస్ పాలన కాలంలో పరిమిత ప్రాంతాలకు మాత్రమే నీరు అందిందని, బీఆర్ఎస్ హయాంలో సాగునీటి విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని

(మిగతా 2వ పేజీలో)

# గోదావరి జలహక్కుల పరిరక్షణకు తెలంగాణ న్యాయపోరాటం

గోదావరిపై ఏపీ విస్తరణ యత్నాలకు అడ్డుకట్టే లక్ష్యంగా చర్యలు

సర్వోన్నత న్యాయస్థానంలో తెలంగాణ రిట్‌పై కీలక విచారణ

న్యాయపరంగా బలమైన వాదనలు వినిపించాలని నిపుణులకు సూచన

అనుమతుల్లేని పనులు తక్షణమే నిలిపివేయాలన్న డిమాండ్

కేంద్ర సంస్థలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్న విజ్ఞప్తి

తెలంగాణ ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రాధాన్యం : సీఎం రేవంత్



హైదరాబాద్, జనవరి 4:గోదావరి నదిలో తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం దృఢమైన చర్యలకు సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు నీటి తరలింపు యోజనను అడ్డుకునేందుకు న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేసింది. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానంలో సోమవారం

(మిగతా 2వ పేజీలో)



# గడువు దాటాకైనా జాడ ఉండాలి!

## మావోయిస్టుల తాజా ఎత్తుగడ

మార్చి 31 తర్వాత కూడా ఉనికిని చాటాలన్న లక్ష్యం

నిర్మూలన అసాధ్యమని ప్రభుత్వానికి సవాల్ విసిరే యత్నం

దళాల్ని కొత్త ప్రాంతాలకు తరలిస్తున్న అగ్రనేతలు

తిప్పిరి తిరుపతి నేతృత్వంలో కదులుతున్న బృందాలపై నిఘా

తెలంగాణకు చెందిన కీలక నేతలు లొంగుబాటుకు విముఖత

డెడ్‌లైన్ ముగిసేవరకు బతుకుదెరువు వ్యూహం

హైదరాబాద్, జనవరి 4:నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 31 గడువు దాటిన తర్వాత కూడా తమ ఉనికిని నిలుపుకోవాలనే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోందని నిఘా వర్గాలు గుర్తించాయి. గడువు అనంతరం

(మిగతా 2వ పేజీలో)

## విధ్వంస రాజకీయాలకు ప్రతీకగా కేటీఆర్

బీఆర్ఎస్ పాలన తెలంగాణను వెనక్కి నెట్టింది: మహేశ్‌గౌడ్

అధికార అహంకారంతో కేటీఆర్ వ్యవహారమన్న టీపీసీసీ చీఫ్

బంగారు తెలంగాణను భ్రష్టుపట్టించిందీ బీఆర్ఎస్‌నేనన్న ఆరోపణ

నిరుద్యోగుల శాపమే బీఆర్ఎస్ పతనానికి కారణమన్న వ్యాఖ్య

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి బాటలో ఉందన్న స్పష్టం

అవినీతి అంశాల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ప్రకటనలంటూ విమర్శ

ప్రజలే ఇప్పటికే తీర్పు చెప్పారని హెచ్చరిక



హైదరాబాద్, జనవరి 4:బీఆర్ఎస్ నాయకత్వం విధ్వంస రాజకీయాలకు ప్రతిరూపంగా మారిందని, అందులో కేటీఆర్ అహంకారం పరాకాష్టకు చేరిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిన బాధ్యత పూర్తిగా బీఆర్ఎస్‌పైనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు.నిరుద్యోగుల ఆవేదన, ప్రజల ఆగ్రహమే బీఆర్ఎస్ పార్టీని ఈ స్థితికి తీసుకొచ్చిందని

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణకు నీటిశాపంగా మారిన సీఎం

అవగాహనలేని పాలనతో రాష్ట్రాన్ని ముంచుతున్న రేవంత్

నదీజలాలపై కనీస అవగాహన కూడా లేదన్న ఆరోపణ

అసెంబ్లీలో వాస్తవాలు వక్రీకరించారని తీవ్ర విమర్శ

తెలంగాణకు తరతరాలుగా నష్టం చేసింది కాంగ్రెస్‌నేనన్న వ్యాఖ్య

కేసీఆర్‌పై దూషణలు అధికార అహంకారానికి నిదర్శనమన్న కేటీఆర్

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఆరోపణ


నీటి వివాదాలపై ప్రజలకు నిజాలు చెప్పేందుకే బీఆర్ఎస్ ప్రయత్నం: కేటీఆర్

హైదరాబాద్, జనవరి 4: నదీజలాల అంశంపై అవగాహన లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అదే తెలంగాణకు అతిపెద్ద ప్రమాదంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బేసిన్లు, నీటి నిర్వహణపై ప్రాథమిక జ్ఞానం కూడా లేకుండానే అసెంబ్లీలో వ్యాఖ్యలు చేసి

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణకు నీటిశాపంగా మారిన సీఎం

ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. రాష్ట్రానికి తరతరాలుగా జరిగిన అన్యాయానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.నదీజలాలపై చర్చ పేరుతో అసత్యాలను ప్రచారం చేస్తూ వాస్తవాలను దాచే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే మాజీ మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్ తరఫున పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. అధికార మదంతో సీఎం మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.తెలంగాణ వ్యవసాయానికి ఊపిరిపోసిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన నాయకుడిపై చిల్లర వ్యాఖ్యలు చేయడం ద్వారా సీఎం తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి మాటలు వింటే తెలంగాణ వాదుల హృదయాలు మండిపోతున్నాయని పేర్కొన్నారు.దశాబ్దాల కాంగ్రెస్ పాలన, ఆ తరువాతి చంద్రబాబు ప్రభుత్వాల వల్లే తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని కేటీఆర్ గుర్తు చేశారు. పదేళ్లలో రాష్ట్ర రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ నాయకత్వాన్ని అవమానించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఆరు గ్యారెంటీలు, వందల హామీల అమలులో ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రానికి వ్యతిరేక శక్తులకు తోడ్పడిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రిగా మారడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విలువలు, సంస్కారం లేని రాజకీయ భాషను సీఎం ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.తాము కూడా ప్రతిస్పందించగల సామర్థ్యం ఉన్నా, రాజకీయ సంస్కారాన్ని పాటిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు జరిగిన నీటి అన్యాయానికి కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించాలని ఆయన తేల్చిచెప్పారు.



## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన..
### చర్చలతోనే పరిష్కారమని సూచన

**వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం**

**నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు**

**తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం**

**వెనెజువెలా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం**

**చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు**



వెనెజువెలా: వెనెజువెలాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనెజువెలాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనెజువెలా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.వెనెజువెలా పరిణామాలపై భారత్ ఆందోళనఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనెజువెలాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.



## పోలీసు అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం

పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు

ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో

వివరాలు సమర్పించాలన్న హైకోర్టు

తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

తెలంగాణలో పోలీసుల చర్యలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీస్ అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ స్థాయి అధికారులు తమంతట తాముగా సెర్చ్ వారంట్లు జారీ చేస్తుండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడిదని హైకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. పిటిషనర్ విజయగోపాల్ వ్యక్తిగత హోదాలో వాదనలు వినిపిస్తూ.. సీఆర్పీసీ సెక్షన్ 93, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 47లను పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఉన్న అధికారాలను వినియోగిస్తూ కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. నేరస్థులు, అక్రమ వలసదారుల కోసం అంటూ సెర్చ్ వారంట్ లేకుండానే ఇళ్లలోకి ప్రవేశించి గుర్తింపు పత్రాలు అడుగుతున్నారని ఆరోపించారు.వాదనలు విన్న ధర్మాసనం, సీఆర్పీసీ లేదా బీఎన్ఎస్‌లోని ఏ నిబంధనలు, జీవోల ఆధారంగా పోలీసులు సెర్చ్ వారంట్లు జారీ చేస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రజాభద్రత నిమిత్తం పోలీసులు చేస్తున్న కృషిని అభినందించాల్సిందేనని వ్యాఖ్యానిస్తూ.. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఉందా లేదా అన్న అంశంపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# తెలంగాణలో డ్వాక్రా బకాయిలపై సర్కార్ ఉక్కుపాదం.. కట్టకపోతే ఆస్తులు జప్తు!

**స్త్రీనిధి రుణ బకాయిలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం**

**వసూళ్ల కోసం రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు ఉత్తర్వులు**

**అప్పు కట్టని వారి ఆస్తులు జప్తు చేసి వేలం వేసే అధికారం**

**సభ్యురాలు కట్టకపోతే గ్రూప్‌లోని అందరిపైనా భారం**




హైదరాబాద్, జనవరి 4: తెలంగాణలో డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా 'స్త్రీనిధి' ద్వారా రుణాలు పొంది, నెలవారీ వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 'రెవెన్యూ రికవరీ చట్టాన్ని' అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.ఏమిటీ 'రెవెన్యూ రికవరీ' చట్టం?ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది. ఇళ్లు, భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.జగిత్యాల జిల్లాలో తీవ్రమైన పరిస్థితిప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 475 కోట్ల రుణాలు అందించింది. చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. అయితే, జిల్లాలో వసూలు కావాల్సిన రూ. 101 కోట్లకు గాను కేవలం రూ. 78 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దాదాపు రూ. 23 కోట్లు మొండి బకాయిలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులు!ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.

## కృష్ణా నీళ్లపై అసత్యాల రాజకీయం

గణాంకాలు ప్రస్తావించారు.కృష్ణా జలాలపై గతంలోనే కేంద్రాన్ని నిలదీసినట్టు గుర్తు చేస్తూ, టెలీమెట్రీ వంటి వ్యవస్థలను అమలు చేయడంలో తమ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీలో ఎంపిక చేసిన సమాచారాన్నే చదువుతూ సభ్యులను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాస్పద ఒప్పందాలు కుదిరాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ దశాబ్దాల పాలన వల్లే నేటి నీటి వివాదాలు ఉత్పన్నమయ్యాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ నీటి వినియోగం, ప్రాజెక్టుల వేగవంతమైన నిర్మాణం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ కూడా మాట్లాడుతూ, నదీ జలాల విషయంలో కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. జలాలపై అవగాహన లేకుండానే ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని, రాజకీయ దూషణలతో వాస్తవాలు మారవని వ్యాఖ్యానించారు.

## గోదావరి జలహక్కుల పరిరక్షణకు తెలంగాణ న్యాయపోరాటం

విచారణకు రానుంది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆదివారం ముంబైలో ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో విస్తృతంగా చర్చించారు. కోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని, ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న విస్తరణ చర్యలను స్పష్టంగా వివరించాలని సీఎం సూచించారు. సాంకేతిక అంశాలపై పూర్తి సమాచారం సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కూడా ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టుకు మొదట అనుమతించిన రూపకల్పనను మార్చి, నల్లమల సాగర్‌కు లింక్ చేసే ప్రయత్నాలు చట్ట విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. అనుమతులు లేకుండానే చేపడుతున్న ఈ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరింది. అలాగే తెలంగాణ అభ్యంతరాలను పక్కనపెట్టి కేంద్ర సంస్థలు ముందుకు సాగడం సరికాదని స్పష్టం చేసింది.కేంద్ర జలసంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు ఈ వ్యవహారంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, పర్యావరణ అనుమతులు గానీ, ఆర్థిక సహాయం గానీ అందకుండా చూడాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ నిర్ణయానికీ తాము ఒప్పుకోమని ప్రభుత్వం స్పష్టం చేసింది.ముంబై సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.

## గడువు దాటాకైనా జాడ ఉండాలి!

బయటకు వచ్చి తమను పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వానికి సాధ్యం కాదని ప్రకటించాలనే ఆలోచనతో పార్టీ అగ్రనాయకత్వం అడుగులు వేస్తున్నట్లు సమాచారం.ఇటీవల లొంగిపోయిన కొందరు కీలక నేతల నుంచి అందిన వివరాల ఆధారంగా, మావోయిస్టు అగ్రనేతలు దళాల భద్రతకే ప్రాధాన్యం ఇస్తున్నారని పోలీసులు అంచనా వేస్తున్నారు. భద్రతా బలగాలకు అందని ప్రాంతాల్లో తలదాచుకునేలా, పోలీసులు ఊహించని ప్రాంతాలకు తరలిపోవాలని దళాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.మార్చి 31లోపు 'ఆపరేషన్ కగార్'ను పూర్తి చేయాలనే లక్ష్యంతో భద్రతా బలగాలు అటవీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో, కొందరైనా మైదాన ప్రాంతాలకు చేరుకుని నమ్మకస్తుల సహాయంతో బతికి బయటపడాలని మావోయిస్టులు భావిస్తున్నట్లు సమాచారం. గడువు ముగిసిన తర్వాత మళ్లీ తలెత్తి సవాల్ విసరడమే ఈ వ్యూహం వెనుక ఉద్దేశమని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో మిగిలిన కొద్ది మంది మావోయిస్టులు సురక్షిత ఆశ్రయాల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం. తెలంగాణకు చెందిన మావోయిస్టుల్లో సుమారు 17 మంది మాత్రమే మిగిలి ఉండగా, వారిలో ఎనిమిది మంది కీలక స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం తిప్పిరి తిరుపతి, బడే చొక్కారావు, ముప్పిడి సాంబయ్య, లోకేటి చందర్‌రావుల నాయకత్వంలో చిన్నచిన్న బృందాలు కదులుతున్నాయని నిఘా విభాగాలు అనుమానిస్తున్నాయి. కేంద్ర కమిటీలో ఉన్న తెలంగాణకు చెందిన నలుగురు నేతలు లొంగుబాటుకు సిద్ధంగా లేరన్న సమాచారం కూడా పోలీసులకు అందినట్లు తెలుస్తోంది.కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినటంతో పార్టీ ముఖ్యులు పరిమిత సంఖ్యలోనే సంచరిస్తున్నారని, తిప్పిరి తిరుపతితో కూడిన బృందంలో 20 మందికంటే ఎక్కువ మంది లేరని అంచనా. ఇదిలా ఉండగా, లొంగుబాటుకు ముందుకొచ్చే వారికి సహకరిస్తామని తెలంగాణ పోలీసులు ప్రకటించడంతో కొందరు మావోయిస్టులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

## విధ్వంస రాజకీయాలకు ప్రతీకగా కేటీఆర్

అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌నేనని గుర్తుచేశారు. తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని దోపిడీకి గురిచేసిన వారిని ప్రజలు మరిచిపోరని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో రెండు సంవత్సరాల్లోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. అయినా ఈ మార్పులు కేటీఆర్‌కు కనిపించకపోవడం ఆశ్చర్యమని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుల లోపాలపై ప్రశ్నలు ఎదురవుతాయన్న భయంతోనే బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఈ అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే కేటీఆర్ చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ముందుగా తమ పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే కాంగ్రెస్‌పై విమర్శలు చేయాలని సూచించారు. ఎవరు శిక్షార్హులో ప్రజలే ఇప్పటికే ఎన్నికల్లో స్పష్టం చేశారని, అయినా మార్పు రాకపోతే ప్రజలు మరోసారి గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

## గ్రోక్‌పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ 'గ్రోక్' ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'గ్రోక్' లేదా ఎక్స్‌ఏఐకి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది.కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జూసావీ)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని 'ఎక్స్ సేఫ్టీ' విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం 'గ్రోక్'ను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని మస్క్ చేసిన పోస్టుకు 'ఎక్స్ సేఫ్టీ' బదులిచ్చింది.నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం,బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా 'గ్రోక్' సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# ఘనంగా చెంగిచెర్ల మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





**ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరించిన మణికొండ వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు.**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జనవరి 04 : జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల ఎంఎల్ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు మున్నూరు కాపు సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ సంఘం అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎం.ఎల్.ఆర్ కాలనీ చెంగిచెర్ల అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్యాంసుందర్ పటేల్, కోశాధికారి దుంపల హరినాథ్ పటేల్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఎర్ర నాగేంద్రబాబు పటేల్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, అనుమల శ్రీనివాస్ పటేల్ ఏసిపి ఈస్ట్ జోన్, పి.ఎల్.ఎన్ పటేల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ శ్రీకర్ హాస్పిటల్, యలగొండ కృష్ణ పటేల్ (సిఐ) యాదగిరిగుట్ట, వోడ్నాల నరసయ్య పటేల్ శ్రీ హెల్త్ కేర్ హాస్పిటల్ అధినేత, ప్రత్యేక ఆహ్వానితులుగా వేల్పుల శ్రీనివాస్ పటేల్ మేడ్చల్ మల్కాజ్గిరి మున్నూరు కాపు సంఘం ప్రెసిడెంట్, గోనె శ్రీనివాస్ పటేల్ మేడ్చల్ బిజెపి ప్రధాన కార్యదర్శి తెలంగాణ మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, ఉదయ్ భాస్కర్ పటేల్ ఎస్సై మేడిపల్లి, ఆకుల శ్రీనివాస్ పటేల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం కోశాధికారి, నవ్వరాజు పటేల్ అధ్యక్షులు మున్నూరు కాపు బాగ్ లింగంపల్లి, తదితరులు పాల్గొని చెంగిచెర్ల మున్నూరు కాపు సంఘం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో రాష్ట్రం మున్నూరు కాపు మహాసభ చెంగిచెర్ల మున్నూరు కాపు సంఘానికి అండ దండాల నిలబడుతుందని అందరూ ఒకటే ఐక్యమత్యంతో ఉండి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. చెంగిచెర్ల అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతూ, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మన మున్నూరు కాపు సమాజ ఐక్యతకు మరో మైలురాయిగా నిలిచిందని మీ అందరి సహాయ సహకారలతో అండదండలతో ఈ కార్యక్రమాన్ని విజయ పదంలో నిర్వహించుకున్నామని మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఆర్ ఆర్ కాలనీ చెంగిచెర్ల మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆకాంక్షలు నెరవేర్చుదాం...

### బోడుప్పల్లో అంబేద్కర్ ముని మనవడు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్‌కు ఘన సన్మానం

భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ ను ఆహ్వానించిన డాక్టర్ రాపోలు రాములు, నత్తి మైసయ్య

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 04 : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ముని మనుమడు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భంగా బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య తదితరులు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ ను బోడుప్పల్ కు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో వాడవాడల అంబేద్కర్ విగ్రహాలు ఉండడం చాలా సంతోషకరమని, అంబేద్కర్ ఆశయాల కోసం ఆకాంక్షల కోసం చాలామంది మేధావులు, సంఘసంస్కర్తలు, నాయకులు కృషి చేస్తున్నారని, నేటి రాజకీయ పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగా వచ్చిన ఓటు ద్వారానే మనుగడ కొనసాగిస్తూ, ఆయన ఆకాంక్షలు నెరవేర్చకుండా మరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా 359 వారాలుగా విజయవంతంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్యను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బోడుప్పల్ ఫెడరేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తి వాసులకు కలిసి సమస్యలు తెలుసుకున్న.. కాంగ్రెస్ సీనియర్ లీడర్ శ్రీశైలం యాదవ్



జూబ్లీహిల్స్ 4 జనవరి( వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఉన్న ఆంజనేయ స్వామి టెంపుల్ లో బోర్ మరియు దేవాలయ కొరకు అభివృద్ధి పనులను చేపియాలని రాజీవ్ గాంధీ నగర్ బస్తి వాసులు శ్రీశైలం యాదవ్ కోరారు.. వారు మాట్లాడుతూ ప్రజల కోసం అభివృద్ధి కొరకు నేను ముందు ఉంటానని త్వరలో మి సమస్యలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. వారం రోజు క్రితం లక్ష రూపాయల నిధులతో ఎస్ పి ఆర్ హిల్స్ శివాలయం లో సొంత నిధులతో బోర్ వేశామని తెలిప్యారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉన్న ప్రతి డివిజన్ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కుల మతాల అతీతంగా హిందూ క్రిస్టియన్స్ ముస్లిమ్స్. ప్రతి ఒక్కరు కలిసి సమస్యలు తెలుసుకుంటూ పూర్తి చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ నగర్ బస్తి అధ్యక్షుడు శాంత కుమార్.. శ్రీనివాసులు.. రాము.. బాలస్వామి.. ఈశ్వరయ్య బస్తి కమిటీ సభ్యులు పాల్గున్నారు.



## హనుమాన్ యువసేన రక్తదాన శిబిరం

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ జిల్లా శాసనా సభ్యులు చామకూర మల్లారెడ్డి.**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 04 : జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల లోని రాజేష్ నగర్ కాలనీ ఓల్డ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజు గండు హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ యువసేన బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ మరియు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, ఒకటో డివిజన్ అధ్యక్షులు గండు అంజి యాదవ్, బింగి శ్రీకాంత్ సమక్షంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానం అత్యవసర సమయంలో రక్తదానం అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని మానవసేవే మాధవసేవా అని అన్నారు. అనంతరం రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ యువసేన రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఎంపీ ఈటల రాజేందర్‌కి శుభాకాంక్షలు తెలిపిన - మేడ్చల్ బిజెపి జిల్లా సెక్రెటరీ జైపాల్ రెడ్డి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 04 : నూతన సంవత్సర సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేంద్రనగర్ ని ఘట్కేసర్ మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జైపాల్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు పవన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాశం వెంకట్ రెడ్డి, శ్రీనివాసు, సాయి యాదవ్, రాజకుమార్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగం లేక మనోవేదనతో యువకుడు అదృశ్యం



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 04 : మేడిపల్లి పిఎస్ పరిధిలో గల బుద్ధా నగర్ లో నివసించే జోగిని శివకృష్ణ, తన అన్న అయినా జోగిని సాయి కృష్ణ వయసు 24 సంవత్సరాలు గత ఆరు సంవత్సరాల నుండి కలిసి నివసిస్తున్నాడు. గత కొన్ని రోజులు నుండి సాయికృష్ణ ఉద్యోగ ప్రయత్నం చేస్తూ ఎక్కడ ఉద్యోగం దొరకక పోయేసరికి డిప్రెషన్ లోకి గురియై. తేదీ 31.12.2025 నాడు మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన సాయి కృష్ణ తిరిగి ఇంటికి రాకపోయేసరికి శివకృష్ణ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగిందని, పై ఫోటోలో వ్యక్తి ఎవరికైనా కనబడిన ఆచూకీ తెలిసిన మేడిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని సీఐ ఆర్.గోవిందరెడ్డి తెలిపారు.



## సాగునీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతల కీలక సమావేశం

హైదరాబాద్, జనవరి 4, 2026: వాయిస్ టుడేబీ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో సాగునీళ్ల అంశంపై తెలంగాణకు గతంలో, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని మాజీ మంత్రి, సీఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ద్వారా సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు సాగునీటి ప్రాజెక్టులు, నిధుల కేటాయింపు, కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, తెలంగాణ రైతాంగంపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను గణాంకాలు, ఆధారాలతో సహా వివరించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావుతో పాటు రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలి

**సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించిన బి. సి. జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్**



హైదరాబాద్: జనవరి 04 ( వాయిస్ టూ డే): రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే... ఎన్నికలకు వెళ్లాలని మొండిగా ఏకపక్షంగా ఎన్నికలకు వెళితే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పందని బిసి జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. బీసీల హక్కుల కోసం ఆర్.కృష్ణన్న నాయకత్వంలో బీసీల ఉద్యమం సుదీర్ఘ కాలంగా ఉదృతంగా జరుగుతుందని, స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అయినా మన బీసీలకు అన్యాయం జరుగుతున్నందుకు రాబోయే తరాలకు బీసీల భవిష్యత్తు కోసం 50 సంవత్సరాలుగా పోరాడుతుంటే అన్ని రాజకీయపార్టీల ఎమ్మెల్యేలు అందరూ కలిసిరావాలని కోరారు. ఆర్.కృష్ణ అన్న చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలుపుతూ డాక్టర్ అరుణ్ బాబు నాయకత్వంలో బీసీ ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని విద్యార్థులతో పాటు మేధావులు రిటైర్డ్ జడ్జిలు, డాక్టర్లు ,ప్రొఫెసర్ లు ముందుకొచ్చి బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నారనీ తెలిపారు. త్వరలో ఆర్.కృష్ణయ్య ఆదేశాలతో డాక్టర్ అరుణ్ బాబు సలహాలతో బీసీ చైతన్య యాత్ర చేపడతామని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాను గ్రామీణ ప్రాంతాలు తిరిగి బీసీలకు అన్యాయం చేసిన పార్టీలను ఎండగడుతూ బీసీలను చైతన్యం చేసి రానున్న రోజుల్లో బీసీ రాజ్యాన్ని సాధించుకుంటామని తెలిపారు.

# గోరక్ష కార్యకర్తలకు అండగా ఉంటా: రఘు రామ్ శర్మ

### అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా సభ్యులు

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 04 : గోరక్ష దళ్ నాయకుడు మరియు బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, ఆధ్వర్యంలో గోరక్ష కార్యకర్తల సమావేశం మేడిపల్లిలోని భారతి మెమోరియల్ ఫౌండేషన్ ఆశ్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా సభ్యులు తమిళనాడు గోరక్ష దళ్ అధ్యక్షులు రఘురామ్ శర్మ పాల్గొన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భంగా మేడిపల్లిలోనీ శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం స్థాపకులు శ్రీ దుర్గానందపురి స్వామి వారి చేతుల మీదుగా రఘురామ్ శర్మకి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, గోరక్షదళ్ ఫౌండర్ కోటి శ్రీధర్, గోరక్ష దళ్ రాష్ట్ర అధ్యక్షులు కాలు సింగ్, బీజేవైఎం రాష్ట్ర



నాయకులు రాము యాదవ్, నందు యాదవ్, మేడిపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గోరక్ష కార్యకర్తలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి పై మండిపడ్డారు. హిందువుల ఆరాధ్యదమైన గోమాతను రక్షస్తుంటే గోరక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలుకి పంపడం సిగ్గు చేటని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో గోరక్ష కార్యకర్తలకు ఏలాంటి సమస్య వచ్చినా తాను వెన్న అంటూ ఉంటానని హామీ ఇచ్చారు. పూజ్య స్వామీజీ మాట్లాడుతూ, దేశంలో హిందువులు పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, సనాతన ధర్మ పరిరక్షణకై హిందూ యువత సన్నిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ, గోమాత రక్షణకై నిస్వార్ధంగా పనిచేస్తున్న మా గోరక్ష కార్యకర్తల కోసం తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి ఎలాంటి సమస్య ఎదురైన అండగా ఉంటానని తెలియజేశారూ. ఈ కార్యక్రమంలో గోరక్ష దళ్, హిందూ సంఘాల నాయకులు మరియు గో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షీ టీమ్స్ ఏఎస్సైకి ఉత్తమ సేవా పతకం



హైదరాబాద్ బీజనవరి 4: ( వాయిస్ టూ డే): షీ టీమ్స్ హైదరాబాద్ లో ఏఎస్సైగా పని చేస్తు న్న బి.వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పతకం లభించింది. 2026కు గానూ వెంకటేశ్వర్లుకు ఈ పతకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. 1990లో పోలీసు డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్గా అంబర్పేట పోలీస్టేషన్లో విధుల్లో చేరారు. అనంతరం ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, పంజాగుట్ట, భవానీనగర్, సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్, సీసీఎస్, షీటీమ్స్లో పని చేశారు. 2018లో హెడానిస్టేబుల్గా పదోన్నతి పొందారు. 2023లో ఏఎస్సైగా ప్రమోషన్ తీసుకున్నారు. వివిధ కేసుల్లో మంచి సమాచారం సేకరించడం, రౌడీ గ్యాంగులు, గంజా బి. వెంకటేశ్వర్లు యి బ్యాచ్లను పట్టుకోవడంలో మంచి తెగువ కనబరిచారు. షీ టీమ్స్ వి మ్స్క న్యాయం చేయడంలో సఫలీకతులయ్యారు. ఈ సేవలకు మెచ్చి ప్రభుత్వం ఈ ఏడాది పోలీసు ఉత్తమ సేవా పతకాన్ని ప్రకటించింది. గతంలో వెంకటేశ్వర్లకు సేవా పతకం కూడా లభించింది. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు వెంకటేశ్వర్లను అభినందించారు.

## ఘనంగా అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 217వ జయంతి ఉత్సవాలు



హైదరాబాద్, జనవరి 04 ( వాయిస్ టూ డే): అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 217వ జయంతి ఉత్సవాలను మూసారాంబాగ్ ఎఫ్ కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిశూల్ రెస్టారెంట్ చైర్మన్ రంగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ జయంతి ఉత్సవాలలో పాల్గొంటూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెలబ్రేషన్ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్యామ్, ఉపాధ్యక్షుడు ఎస్. నరేష్, సంయుక్త కార్యదర్శి ఎండి షరీఫ్, కోశాధికారి రవి గౌడ్, డిఎన్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డిఎన్ నర్సింగ్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామ్మోహన్ రావు, రామంతపూర్ వెంకటరెడ్డి, గవర్నమెంట్ హోమ్ ఫర్ బ్లైండ్స్ బాయ్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## సీతాఫల్ మండి డివిజన్లో సమస్యలపై దృష్టి

### అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సత్వర పరిష్కార చర్యలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి చిలకలగూడ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఃఁ నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి, సత్వర పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షమ పథకాలు ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరితేనే పాలనపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు.

రానున్న GHMC ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా క్యాడర్లో ఉత్సాహం నింపుతూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండి, పార్టీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాలని అదం సంతోష్ కుమార్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ బలం అని, అదే ఎన్నికల్లో విజయం సాధించడానికి పునాది అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, జలందర్ రెడ్డి, జగ్గు, జాహేంగీర్, షకీల్ ఖాన్, వాహిద్దుద్దీన్ కొండల్,సురేష్ లాల్, అమర్నాథ్, చక్రం, శిల్ప, కన్ఫనా, బబ్లు, అనిల్, గంట రాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సంసద్ మహోత్సవం క్రీడా రిజిస్టేషన్ ప్రారంభం

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ పార్లమెంట్ మహా క్రీడోత్సవం బన్సీలాల్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు రామంచ మహేష్ అధ్యక్షతన జరిగిన క్రీడా రిజిస్ట్రేషన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బిజెపి కార్యదర్శి, బి. సత్యనారాయణ గౌడ్, వై.సురేష్, కె. కృష్ణ కేం. ఎం. కృష్ణ, వై. శ్రీనివాస టీ.వీ.ఎన్ రాజేష్ ఏ. శ్రీనివాస్, శివలింగం, ఈ. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, శివరామకృష్ణ, పరమేష్, రఘురాం, బి. లక్ష్మణ్, సదానంద్, అరుణ్, సాయిరాం, భాస్కర్, శ్రీకాంత్, గణేష్, శ్రవణ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.





## భాష్యం విద్యార్థికి క్యారమ్స్ టోర్నమెంట్లో ద్వితీయ బహుమతి

### తొమ్మిదవ తరగతి విద్యార్థి దాదె అనంత హరినాద్ ప్రతిభకు యాజమాన్యం ప్రశంసలు

హైదరాబాద్ : వాయిస్ టుడే తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో మూడు జోన్ల పరిధిలో మహేశ్వరం ప్రాంతంలో నిర్వహించిన అంతర్ పాఠశాల క్రీడా పోటీలలో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచారు. ఈ క్రీడా పోటీల్లో భాగంగా జోన్ఉ1, ఎస్.ఆర్.నగర్ భాష్యం స్కూల్ బ్రాంచ్కు చెందిన విద్యార్థులు పలు క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచి సంస్థకు మంచి పేరు తీసుకొచ్చారు.



ఈ పోటీలలో క్యారమ్స్, కోకో, కబడ్డీ, వాలీబాల్, చెస్, రన్నింగ్ వంటి విభాగాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరచగా, ముఖ్యంగా క్యారమ్స్ పోటీల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న దాదె అనంత హరినాద్ ద్వితీయ స్థానం సాధించి రెండవ బహుమతి పొందడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గట్టి పోటీ మధ్య ఈ విజయం సాధించడం ఆయన క్రమశిక్షణ, పట్టుదలకి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, భాష్యం విద్యాసంస్థలు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంత హరినాద్ క్రీడల్లోనే కాకుండా చదువులో కూడా మంచి ప్రతిభ కనబరుస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారుడిగా ఎదగాలని ఆకాంక్షంచారు. ముఖ్యంగా అనుభవజ్ఞులైన కోచ్ల వద్ద శిక్షణ పొందుతూ చెస్ పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన కనబరచడం ప్రశంసనీయం అని తెలిపారు.

## అంధులకు అక్షర జ్ఞానం అందించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

### రంగు వెంకటేష్ గౌడ్

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):అంధులకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని ప్రముఖ సామాజికవేత్త, సంఘ సేవకులు రంగు వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఫ్రెంచ్ విద్యావేత్తగా ప్రపంచవ్యాప్తంగా అంధులకు చదవడానికి, రాయడానికి మార్గం చూపిన బ్రెయిలీ లిపి రూపకర్త లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతిని పురస్కరించుకొని మూసారాంబాగ్ ఎఫ్ కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిశూల్ రెస్టారెంట్ చైర్మన్ రంగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.

గత 16 సంవత్సరాలుగా నగరంలో రంగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో అంధుల పట్ల అవగాహన పెంచే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పర్శ జ్ఞానంతో చదవడానికి, రాయడానికి ఉపయోగపడే బ్రెయిలీ లిపిని రూపొందించి అంధుల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని గుర్తు చేశారు. బ్రెయిలీ లిపి అంధులకు విద్య, ఉపాధి, స్వావలంబనకు దారితీసిందని అన్నారు.లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత సమాజంపై ఉందని రంగు వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెలబ్రేషన్ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్యామ్, ఉపాధ్యక్షుడు ఎస్. నరేష్, సంయుక్త కార్యదర్శి ఎండి షరీఫ్, కోశాధికారి రవి గౌడ్, డిఎన్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డిఎన్ నర్సింగ్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామ్మోహన్ రావు, రామంతపూర్ వెంకటరెడ్డి, గవర్నమెంట్ హోమ్ ఫర్ బ్లైండ్స్ బాయ్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## తలసానికి శుభాకాంక్షలు తెలిపిన తలసాని ఫాలోవర్స్ టీం సభ్యులు

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): అసెంబ్లీ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తలసాని ఫాలోవర్స్ టీం సభ్యులు ఆదివారం మారేడుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఫ్లోర్ లీడర్ గా నియమితులైనందుకు గాను, నూతన సంవత్సర సందర్భాలను పురస్కరించుకుని పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో తలసాని ఫాలోవర్స్ టీం అధ్యక్షుడు నామాల ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లారం రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు అస్క సురేష్ బాబు,సాయి, శివ ప్రసాద్ (చిన్న), ట్రెజరర్: బండారి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు చనిగరం నాగరాజు, మొక్క అశోక్, సభ్యులు సురేష్, అనిల్, సంపత్ తదితరులు ఉన్నారు.

## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన దిశగా కార్యాచరణ

### ముఖ్య నాయకులతో తలసాని సమావేశం

### ఈనెల 17న భారీ ర్యాలీ...



సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈ నెల 11 వ తేదీన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, అసెంబ్లీ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 17 వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 10 వేల మందితో భారీ ర్యాలీగా బయలుదేరి క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ సర్కిల్ మీదుగా ఎంజి రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేరుకుంటుందని వివరించారు. భారీ ర్యాలీని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ పై 11 వ తేదీన నిర్వహించే సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని పార్టీల కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావంతులు, కాలనీలు, బస్తీల కమిటీ లు, వ్యాపార వాణిజ్య సంఘాలు ప్రతి ఒక్కరినీ ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బతీస్తామంటే చూస్తూ సహించబోమని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. డీ లిమిటేషన్ లో భాగంగా 150 డివిజన్ లు ఉన్న జిహెచ్ఎంసి లో ఔటర్ రింగ్ రోడ్ లోపల గల 20 మున్సిపాలిటీ లు, 7 కార్పొరేషన్ లను ప్రభుత్వం విలీనం చేసి 300 డివిజన్ లకు పెంచారని పేర్కొన్నారు. 300 డివిజన్ లతో మూడు కార్పొరేషన్ ల ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని, 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంతాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. జంట నగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలు ప్రసిద్ధి పొందాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం లో ఉన్నామనే విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరిచి రాచరిక పాలనలో ఉన్నామనే భ్రమలో ఉన్నారని విమర్శించారు. సికింద్రాబాద్ ప్రాంతానికి ఉన్న చరిత్రను పట్టించుకోకుండా, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ చరిత్రను, అస్థిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. సికింద్రాబాద్ పేరుతో మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. తమ ఆందోళన కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, కలిసొచ్చే రాజకీయ పార్టీలు, కాలనీలు, బస్తీల కమిటీలు, కార్మిక, వ్యాపార, వాణిజ్య సంఘాలు ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతామని వివరించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధించే వరకు దశల వారిగా అహింసా మార్గంలో అనేక పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, రాంగోపాల్ పేట డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, మోండా డివిజన్ కు చెందిన నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# వెనిజులాపై అమెరికా సైనిక దాడి అప్రజాస్వామికం

### వెనిజులా అధ్యక్షుడు మధురో అరెస్టుకు ఏఐవైఎఫ్ ఖండన

### దాడిని ఖండిస్తూ నిరసన ధర్నా

నాచారం (వాయిస్ టుడే ):ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీచంగా సార్వభౌమాధికార నియమాలను ఘోరంగా ఉల్లంగిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయదడాన్ని నిరసిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలీఫెంటా కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని ట్రంప్ కు వ్యతిరేకంగా నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ మూడో ప్రపంచ దేశమైన వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను వారు తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు,




అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమని వారు అన్నారు.వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని వారు విమర్శించారు.ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షపాలు కలిగిన దేశం వెనిజులా అని, ఆ నిల్వలను దోచుకోవాలనే నీచ కుట్రలతో, సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.

ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ, ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవనీ, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలనీ, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి ఏఐవైఎఫ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. ప్రజల ఐక్యతతోనే ఈ దుర్మార్గ కుట్రలు ఓడిపోతాయని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజల పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, శేఖర్, సురేందర్, మధు,పవన్, చందు ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, ఆతీఫ్, దీపక్, వుదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ మున్నూరు కాపు నాయకులు

## మున్నూరుకాపు కార్పొరేషన్, నిధులు, కోకాపేట భూములపై కీలక చర్చలు

హైదరాబాద్, జనవరి 4 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఐటీ ఓ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్నూరుకాపు నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు, నిధుల కేటాయింపు, చైర్మన్ఉడైరెక్టర్ల నియామకం, అలాగే కోకాపేట భూముల స్థితిగతులపై మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమావేశంలో మాట్లాడిన మున్నూరుకాపు నేత రుద్ర సంతోష్ కుమార్, "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో మున్నూరుకాపు కార్పొరేషన్ అవసరాన్ని బలంగా ప్రస్తావించిన నాయకుడు మీరే. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఈ కార్పొరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత కూడా మీరే తీసుకోవాలి" అని శ్రీధర్ బాబును కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ, మున్నూరుకాపు కార్పొరేషన్ అంశంపై ప్రభుత్వ స్థాయిలో చర్చించి, అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రితో కూడా మాట్లాడతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా మున్నూరుకాపు సమాజానికి ఆర్థిక, విద్యా, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అదేవిధంగా, ఒక వారంలో ఉమ్మడి పది జిల్లాలకు చెందిన మున్నూరుకాపు నాయకులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, ఈ అంశంపై బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి సమగ్రంగా చర్చించేందుకు సమయం కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, మున్నూరుకాపు సమాజ ఆశయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందనే పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, వాసు, శ్రీధర్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు కోకాపేట భూముల అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, ఈ పోరాటాన్ని అవసరమైతే ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ మున్నూరుకాపు నాయకులు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

న్యూస్ పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించిన మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ కో ఫౌండర్, దీ=ా పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. భక్తులతో ఆత్మీయంగా మమేకమై జాతర వైభవాన్ని మరింత పెంచారు.

## ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి ఇకలేరు



హైదరాబాద్, జనవరి 04: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పనిచేసిన ముప్పా నరసింహరెడ్డి ఆదివారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరసింహ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి 17 జనవరి 1941లో జన్మించారు. ఆయనకు భార్య ఎం. భారతి, కుమార్తె ఎం. అర్పితారెడ్డి, అల్లుడు ఎం.గోపాల్ రెడ్డి ఐఏఎస్ ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, అక్కడే మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించారు. లెక్చరర్ రీడర్, అనంతరం భూ విజ్ఞాన విభాగంలో ప్రొఫెసర్ గా (1999-2001) విధులు నిర్వహిస్తూ విభాగాధిపతిగా 1995-1998 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఎనిమిది మంది పీహెచ్డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, జాతీయ స్థాయి పరిశోధన ప్రాజెక్టులకు విలువైన సేవలు అందించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంటార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరపున ఏకైక ప్రతినిధిగా పాల్గొని ప్రశంసా పత్రం పొందారు. ఆయన జీవితంలోని అత్యంత గౌరవప్రద ఘట్టం ఇది. అనంతరం మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడిగా, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ గా, ఢిల్లీ ఐఐటీ గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించి విద్యా రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. వృత్తిపరమైన విజయాలకే పరిమితం కాకుండా కుటుంబానికి అంకితమైన వ్యక్తిగా సత్యనిష్ట, మానవీయత, వినయంతో అందరి గౌరవాన్ని పొందారని పలువురు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం అనేక జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. జ్ఞానం, సేవ, విలువలతో నిర్మితమైన ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.

## శబరిమలలో శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అన్నదాన వితరణ

### అన్నదానానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

### రాజ్యసభ సభ్యులు ఏం. అనిల్ కుమార్ యాదవ్



హైదరాబాద్, జనవరి 04: శబరిలో అయ్యప్ప స్వాముల కోసం శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రతియేటా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రతినిధులు గత 20 ఏళ్లుగా అయ్యప్ప భక్తులకు శబరిమల లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఆదివారం ఉస్మాన్ గంజ్ లోని శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి కార్యాలయం వద్ద అన్నదానంకు సంబందించిన వంట సామగ్రి లారీని అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి భద్రేశ్వర్, కోశాధికారి సిఏ అనిల్ నాయర్ ల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజంలో ఉన్న ఇతర స్వచ్ఛంద సంస్థలు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అనిల్ కుమార్ యాదవ్ సూచించారు. ఒకపక్క సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరోపక్క తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ చిన్నారులను అక్కున చేర్చుకొని వారికి విద్యా వసతి భోజనం కల్పించి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని అన్నారు, అనంతరం బాస్ సంస్థ అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి, భద్రేశ్వర్ లు మాట్లాడుతూ.. శబరిలో ప్రతి రోజు 20 వేల మంది అయ్యప్పలను అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు, సద్వినియోగపర్చుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు, ప్రణాళిక సిద్ధం చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు విజయ భాస్కర్, విజయేందర్ రెడ్డి, దేవత ఓంకార్ గుప్తా, నార్ల జగదీష్, నర్సింగ్ రావు, వెంకటేశం గురుస్వామి, క్యాతం రాధాకృష్ణ, కట్ట హరికృష్ణ, నరేష్ పటేల్, శ్రీహరి, వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్. ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు పాలేరు లింక్ కెనాల్‌కు వ్యతిరేకంగా ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం

### గార్ల మండల జేఏసీ డిమాండ్ ఉ జీఓ నెం.98 తక్షణమే రద్దు చేయాలి



గార్ల / హైదరాబాద్, జనవరి 4, 2026: వాయిస్ టుడే: మున్నేరుఉపాలేరు లింక్ కెనాల్ నిర్మాణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని, ఇందుకు సంబంధించిన జీఓ నంబర్ 98ను తక్షణమే రద్దు చేయాలని గార్ల మండల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గార్ల మండల జేఏసీ నాయకులు రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కాలువ నిర్మాణం చేపడితే మహబూబాబాద్ జిల్లా పరిధిలోని గార్ల, బయ్యారం ఏజెన్సీ మండలాల రైతులకు సాగునీరు దక్కకుండా, ప్రజలు తాగునీటి కోసం అల్లాడిపోతారని జేఏసీ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలువ వల్ల తమ ప్రాంతాలకు కలిగే నష్టం, అన్యాయం గురించి శనివారం రాత్రి ఎంపీ రవిచంద్రకు సవివరంగా వివరించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గట్టు రామచంద్రరావు ఆధ్వర్యంలో జేఏసీ నేతలు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కే. శ్రీను, జడ సత్యనారాయణ, రాము నాయక్, ఈశ్వర్ లింగం తదితరులు ఎంపీని కలిసి తమ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా 2009 జూన్ 24న అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో గార్లఉబయ్యారం మండలాల శివార్లలో ముల్కనూరు వద్ద మున్నేరుపై రూ.131 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి జీఓ జారీ అయినప్పటికీ, అది ఆచరణలో ముందుకు సాగలేదని వారు గుర్తు చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పరిధిలో రోళ్లపాడు రిజర్వాయర్ ఏర్పాటు చేసి, టేకులపల్లి, ఇల్లందు, గార్ల, బయ్యారం, కారేపల్లి, డోర్నకల్, కామేపల్లి మండలాల బీడు భూములకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేలా మున్నేరుపై ముల్కనూరు వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. జేఏసీ నేతల వాదనలను సావధానంగా విన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ఈ అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి గార్ల, బయ్యారం ప్రజలకు అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో జేఏసీ నేతలు మురళి, గుగులోతు సక్రు, అయిలయ్య, కే. శ్రీను, కత్తి సత్యం, బీ. సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు ఇరుముడితో యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్ బృందం



సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): శబరిమల యాత్రకు తరలిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ కుమారులు, ఇతర కుటుంబ సభ్యులకు ఆదివారం మోండా మార్కెట్ నివాసంలో ఘనంగా వీడ్కోలు పలికారు. సంప్రదాయబద్దంగా ఇరుముడులు ధరించిన అనంతరం పద్మారావు గౌడ్ కుమారులు యువ నాయకులు రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరుల ఆద్వర్యంలో మోండా మార్కెట్ టకార బస్తీ లోని పద్మారావు గౌడ్ నివాసం నుంచి శబరిమల యాత్రకు బస్సులో తరలివెళ్ళారు. అంతకు ముందు పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం

సికింద్రాబాద్, జనవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ మెట్రో పిల్లర్ నెంబర్ 1039 ఆపోజిట్ నెంబర్ వన్ వైన్స్ దగ్గర ప్రధాన రహదారి ఫుట్ పాత్ పై గుర్తుతెలియని వృద్ధుడి మృతి దేహం ఉందని ఫోన్ కాల్ రావడంతో సెక్టర్ ఎస్సై నరసింహులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు: తెలియని పురుషుడు, వయస్సు సుమారు 40-45 సంవత్సరాలు, భిక్షగాడిగా కనిపిస్తున్నాడు, నలుపు రంగు జుట్టు గడ్డం, వర్ణం: సాధారణం, చాలా సన్నని శరీర నిర్మాణం, నల్లరంగు టీ షర్టు, గ్రే రంగు ప్యాంట్ ధరించియున్నాడు. మృతదేహాన్ని గాంధీ అంబులెన్స్ లో మార్చురీకి తరలించి భద్రపరిచారని తెలిపారు మృతుడి వివరాలు గుర్తుపట్టినట్లయితే గాంధీనగర్ పోలీస్ స్టేషన్లో తెలిపాలని ఎస్.ఐ నరసింహులు కోరారు. సంప్రదించవలసిన నెంబర్



## గోపాల్ నగర్ డివిజన్ పరిధిలో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలి

### ఆక్రమణలను గుర్తించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 4(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని సమస్యలు ఏవైనా ఎంత పెద్దవైనా వాటి పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. ప్రధానంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు ప్రజా సమస్యలపై అయన పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80 శాతం పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్ పెక్టర్ తో రమేష్ ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఈ మేరకు వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాలైన రోడ్లు వీధిదీపాలు, తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు రమేష్ హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు రమేష్ బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

పటాన్చెరు : మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శ్రీధర్ చారి, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 04: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో రోడ్డు భద్రత మాసొత్సవాల లో భాగం గా రవాణా శాఖ ఆధ్వర్యం లో ఎల్వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ సౌజన్యం తో ఆదివారం రోజున సరుకులు, ప్రయాణి కులను చేరేవసే డ్రైవర్ లకు, కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్, మోటార్ వాహనా ల తనిఖీ అధికారి వంశీదర్, సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి రజని, పృథ్విరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది, ఆర్ టీ ఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్, డ్రైవర్ లు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**ఈ నెల 21వ తేదీ వరకు గడువు.**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 04: రాజన్న సిరిసిల్ల జిల్లా గురుకుల విద్యాసంస్థ ల్లో ప్రవేశానికి నిర్వ హించనున్న పరిక్ష కోసం అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లురాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్, టీజీటీ డబ్ల్యూఆర్ ఈఐఎస్, ఎంజేపీ టీబీసీ డబ్ల్యూ ఆర్ఈఐఎస్, టీజీఆర్ఈఐఎస్ గురుకులాల్లో 2026-2027 విద్యా సంవత్సరం లో ఐదో తరగతి లో నూతన ప్రవేశానికి అలాగే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి వచ్చే నెల (ఫిబ్రవరి) 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసు కోవచ్చుని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 04: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామం లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగశీ గౌడ్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, గ్రామ ప్రథమ పౌరుడు గాధగోనీ సాగర్ గౌడ్, ఉపసర్పంచ్ సందీప్,పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు,కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన యాదవులకు ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండలం యాదవ కురుమ సంఘం ఆధ్వర్యంలోఘన సన్మానం

ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ వేదికలో ఆదివారం రోజున ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండల యాదవ కురుమ సంఘం అధ్యక్షులు మెశీడే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు 34 మందికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులు అని రంగాల్లో ముందుండాలని ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో జనరల్ సీట్లలో సైతం యాదవులు 34 మంది ఉమ్మడి జిల్లా పూర్వపు ఎల్లారెడ్డిపేట మండలం వీర్నపల్లి మండలంలో గెల్చుకోవడం సంతోషదాయకమని మరికొందరు అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం బాధాకరమైన జనరల్ సీట్లలో యాదవుల సత్తా చూపించామని రానున్న రోజుల్లో వార్డ్ మెంబర్ మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకుల వరకు ఎదిగేలా ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండల నాయకత్వం పనిచేస్తుందని అందుకు యాదవ కురుమ సోదరులంతా సంఘానికి సహకరించాలని కోరుతూ ఉమ్మడి మండల కార్యవర్గం తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. సన్మానం పొందిన వారిలో సర్పంచులు రాగట్లపల్లె నెత్తట్ల లక్ష్మయ్య, హరిదాస్ నగర్ చిర్రం నాగరాజు, మద్దిమల్ల ప్యాట్ల రవి యాదవ్, ఉపసర్పంచులు, రాగట్లపల్లి మందాటి రాము యాదవ్, దుమాల గుర్రం విశాక్, అక్కపల్లి మందాటి బాబు, వీర్నపల్లి జక్కుల నరేష్, మద్దిమల్ల జక్కుల కుమార్,26 మంది వార్డ్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ గొల్ల కురుమ ఉమ్మడి గౌరవ అధ్యక్షులు మందాటి దేవేందర్ యాదవ్,సలహాదారుడు బొల్లు భూమయ్య,కోశాధికారి వెంజర్ల దేవయ్య, యాదవ నాయకులు పోతుల గాంధీ బాబు, మాడుగుల మల్లేశం, పొన్నవేణి రాజు, తదితరులు పాల్గొన్నారు.







# బేగంబజార్‌లో ఘనంగా కలశ శోభాయాత్ర

హైదరాబాద్, జనవరి 04: ప్రముఖ సంఘ సేవకులు మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడి ల నేతృత్వంలో ఆదివారం, బేగంబజార్ ఫీల్ ఖానా పంచాయతీ బాడ లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలను పురస్కరించుకొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పీఠాధిపతి కేశవ్ మహారాజ్, వైజాగ్ పీఠాధిపతి పర్వత్ మహారాజ్, బృందావన్ నుంచి భక్తి భూషణ్ బుదయాల్ మహారాజ్, దామోదర్ మహారాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీకృష్ణ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 501 మహిళలతో ప్రత్యేక వస్త్రధారణతో మహిళలు తల పైన కలశాలను ధరించి భారీ కలశ శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభాయాత్రలో మహిళలు శ్రీకృష్ణ భగవాన్ ఆధ్యాత్మిక పాటలను ఆలపిస్తు, నృత్యాలు చేస్తూ కృష్ణ భగవానుని స్మరించుకుంటూ ముందుకు సాగారు. ప్రత్యేక గుర్రపు బగీలలో పీఠాధిపతులు కూర్చుని భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. శ్రీకృష్ణ, రాధా, సీతారామ లక్ష్మణులు ఆంజనేయులు, లక్ష్మ నరసింహ స్వామి, నారద ముని,, వేషాధారణలో భక్తులను అమితంగా ఆకట్టుకున్నారు. అడుగడుగునా

ఏర్పాటు చేసిన స్వాగత వేదికల పై నుండి భారీ కలశ యాత్ర పైన పూల వర్షం కురిపించారు. ఫీల్ కాన, అజిత్ ప్లాజా, బాలగంగాధర్ తిలక్ స్టాచు, సంగ్రుషి భవన్ కు కలశ యాత్ర చేరుకుంది. దీంతో బేగంబజార్ లో కలశ శోభాయాత్రతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ప్రతి సంవత్సరం మాదిరీ గానే ఈసారి కూడా కలశ శోభాయాత్రతో వైభవంగా నిర్వహించామని నిర్వాహకులు మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడీలు పేర్కొన్నారు. ఈ కలశ శోభాయాత్రకు దివంగత మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ తనయుడు ఏం. విక్రమ్ గౌడ్, బేగంబజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, బిజెపి నాయకులు మహేందర్ వ్యాస్, శ్రీరామ్ వ్యాస్, రాదేశాం, రాంప్రకాష్ నాగుల, రాందేవ్, పవన్ పూజారి, లో పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు నివాసంలో బీఆర్ఎస్ నేతల నూతన సంవత్సర సమావేశం

**హరీష్‌రావుకు శాలువాతో సత్కారం ఉ పలువురు మాజీ మంత్రులు, ఎంపీలు హాజరు**

హైదరాబాద్, జనవరి 4, 2026: నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసానికి పలువురు పార్టీ ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సీఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావును ఎంపీ రవిచంద్ర సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో హరీష్ రావుతో పాటు రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రులు గంగుల కమలాకర్, చామకూర మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సీ. లక్ష్మరెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు బండారు లక్ష్మరెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, విజయుడు తదితరులు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్, ఎస్సీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల మాజీ ఛైర్మన్లు వీ. దేవీప్రసాద్, అయాచితం శ్రీధర్, గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రావుల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బోయిండ్ల విద్యాసాగర్, కరీంనగర్ జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమూర్తి, రంగినేని అభిలాష్, కురవ విజయ్ కుమార్, అమృత్ చౌహాన్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ సమావేశం పార్టీలో సమన్వయం, ఐక్యతను మరింత బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.

## మున్సిపల్ ఎన్నికల వేళ మిర్యాలగూడ కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**మిర్యాలగూడ టౌన్ 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం ఏ అలీం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిక**



మిర్యాలగూడ జనవరి 4 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఏ అలీమ్ తో పాటు ఇతర కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మిర్యాలగూడ పట్టణ బి ఆర్ ఎస్ ముఖ్య నేతలు మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు 47 వ వార్డు(ఇస్లాంపురం, డాక్టర్స్ కాలని) కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం ఏ రుక్సానా-అలీం దంపతులు తన అనుచరులు కాంగ్రెస్ పార్టికి చెందిన 200 మందితో ఆ పార్టీ కి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు వారికి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి అన్నబీమోజు నాగార్జున చారి , ఎండి.మగ్దుం పాషా , ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్ పెద్ది శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమములో జాని, ఎండి.ఆసిం, ఎండి.షోయబ్, ఇమ్రాన్, మొయిద్,మునీర్, నల్లగంతుల నాగభూషణం పార్టిలో చేరిన వారిలో గఫార్, ఎస్డి.సైదా,వెంకన్న,రఫీ బాబా, హాజీ బాబా,అమాన్, రియాన్, సయిల్,జస్సు,జావీద్,జద్దు,షేక్ జావీద్, జాని, గంటా సైదులు, మైనారిటీ మహిళలు తదితరులు ఉన్నారు..

## వింజం రాజేంద్రప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన బారాస రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ జనవరి 4 (వాయిస్ టుడే ): మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ పరిధిలో గల శ్రీనిధి వెంచర్ నందు వింజం రాజేంద్రప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై పూజలో పాల్గొని అనంతరం రాజేంద్రప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట శాఖపురం గ్రామ సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ, వింజం శ్రీధర్, కూనాల గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ గారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# సీనియర్ జర్నలిస్ట్ పి.వి. రాంమోహన్ నాయుడుకు ఘన సత్కారం

### తెలుగు జర్నలిజం, టీవీ రంగాలకు నాలుగు దశాబ్దాల సేవలకు గుర్తింపు



హైదరాబాద్ (వాయిస్ టుడే) : తెలుగు జర్నలిజంలో సీనియర్ జర్నలిస్ట్‌గా, అనేక టీవీ సీరియల్స్‌కు నిర్మాతఉదర్శకులు, కథఉస్క్రిప్ట్ రచయితగా, వివిధ సామాజిక, వాణిజ్య డాక్యుమెంటరీల రూపకర్తగా విశిష్ట గుర్తింపు పొందిన కాపు సాహిత్య రచయిత, పబ్లిషర్ పి.వి. రాంమోహన్ నాయుడును హైదరాబాద్‌లో నిర్వహించిన టీవీ న్యూస్ రీడర్ల సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు.

తెలుగు జర్నలిజం, టీవీ ప్రసారాలు, పబ్లిషింగ్ రంగాలకు గత నాలుగు దశాబ్దాలుగా రాంమోహన్ నాయుడు అందించిన అవిరళ కృషికి గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడిన పలువురు వక్తలు, ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రాంమోహన్ నాయుడు పాత్ర అనితర సాధ్యమని పేర్కొన్నారు.

రాంమోహన్ నాయుడు తన జర్నలిజం ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థల నుంచి నంది అవార్డులు సహా అనేక ప్రశంసలు, సత్కారాలు అందుకున్నారు. అలాగే 2008ఉ09లో ప్రజారాజ్యం పార్టీపై తీవ్ర విమర్శలు, విషప్రచారం సాగిన సమయంలో పలు టీవీ ఛానళ్ల చర్చ వేదికల్లో "వన్ మాన్ ఆర్మీ"గా పాల్గొని, తన లోతైన జర్నలిజం, రాజకీయ అవగాహనతో విమర్శలను ధీటుగా తిప్పికొట్టిన తీరు అప్పట్లో విస్తృత చర్చకు దారి తీసింది.

ఆ కాలంలో ఆయన ప్రదర్శించిన ధైర్యం, చాకచక్యాన్ని చూసి ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు చిరంజీవి పలు సందర్భాల్లో "నాయుడు నా తమ్ముడు" అంటూ అభినందించిన విషయాన్ని వక్తలు గుర్తు చేశారు. 2009 అసెంబ్లీఉపార్లమెంట్ ఎన్నికల ప్రచార యుద్ధ సమయంలోనూ, ఆ తరువాతి రాజకీయ పరిణామాల్లోనూ చిరంజీవి వెంట నిలబడి రాంమోహన్ నాయుడు రాత్రింబవళ్ళు అవసరమైన సహకారం అందించారని పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమ వేదికపై ప్రభుత్వ టీవీ, రేడియో ప్రసార రంగానికి చెందిన ప్రముఖ న్యూస్ రీడర్లు కందుకూరి సూర్యనారాయణ, ప్రయాగ రామకృష్ణ, జె. చెన్నయ్య, న్యూస్ రీడర్లు దుర్గారావు, షరీఫ్, ఉషా రమణి, రవికిషోర్, ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ వేణుధర్ రెడ్డి, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ ఒలేటి పార్వతీశం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, రాంమోహన్ నాయుడు యువ జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలుస్తారని, ఆయన అనుభవం, నిజాయితీ, వృత్తి నిబద్ధత తెలుగు జర్నలిజానికి అమూల్యమైన ఆస్తిగా నిలుస్తాయని కొనియాడారు.

# పల్లెల అభివృద్ధికి సర్పంచ్‌లు కృషి చేయాలి



**ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి**

**సర్పంచుల సన్మానంలో ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్**

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఎఎ.చంద్రశేఖర్**

ఝరాసంగం జనవరి 04 : న్యాలకల్ మండల కేంద్రమైన ముంగి చౌరస్తా ా=ఖ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా.ఎఎ.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షమా పథకాలను మీ గ్రామాలలో ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి ,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాక్సూద్ అహ్మద్ ,నరసింహా రెడ్డి ,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి ,ఏ.యం.సి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ , సామెల్ , కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ , ాాజూ ఛైర్మెన్ సిద్దిలింగయ్య స్వామి ,మాజీ ఎంపీటీసీ అశోక్ గారు,రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు హెగ్గేల్లి రాములు ,శుక్లవర్ధన్ రెడ్డి ,జేజే జావీద్ గారు,ఖాజా ,మొయిజ్ ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ ,తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌లో విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-4 వాయిస్ టుడే : కరీంనగర్ సీతారాంపూర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ రెండు వేల ఇరవై ఆరు టోర్నమెంట్ లో సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని విజ్ఞాన్ హై స్కూల్ నుండి నలుగురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి అండర్ పద్నాలుగు సంవత్సరాల కాటా విభాగంలో విఘ్నేష్, వరుణ్ తేజ్, సహస్ర బంగారు పథకాలు,మను వర్షిత్ లు వెండి పతకం సాధించారు వీరిని పాఠశాల యాజమాన్యం,మంకీ ఫిష్ కుంపు గ్రాండ్ మాస్టర్ మదన్ కుమార్, సీనియర్ మాస్టర్ మానుపాటి రాజయ్య మంకీ ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జింగిరి సతీష్, విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అబ్బో బుచ్చిరెడ్డి, ఎంపికైన విద్యార్థులను అభినందించారు..



## పూర్వ విద్యార్థుల ఘన సన్మానం పొందిన సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా దీనివల్ల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించి గెలుపొందిన దీకొండ భూమేష్ కుమార్ ను వారితో కలిసి పదవ తరగతి చదువుకున్న, పంతొమ్మిది వందల తొంభై పంతొమ్మిది వందల తొంభై ఒకటి బ్యాచ్ గర్రెపల్లి స్కూల్ స్నేహితులు అందరూ కలిసి తోటి స్నేహితుడు గతంలో వార్డ్ మెంబర్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, గా పదవులు చేపట్టి, ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొంది, ఇప్పుడు సర్పంచిగా విజయం సాధించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గా కూడా కొనసాగుతున్నారన్నారు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో మెమొంటో అందజేసి గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలని గ్రామానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అలాగే గ్రామం అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బైరగోని విజయలక్ష్మి, ఏ భారతి, గీత, అరుణ సునీత, రాజ్యలక్ష్మి, వెంకన్న పటేల్, ఆడెపు శ్రీనివాస్, దేవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, రామ్మోహన్, ధర్మారెడ్డి, గౌతమ్, గంగయ్య, సంపత్ రెడ్డి, ఉషాకర్ రెడ్డి, మధుసూదన్ రావు, హనుమంత రెడ్డి, ఆంజనేయులు, మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.

చేవెళ్ల...జనవరి 4(వాయిస్ టుడే) తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం... పట్టణంలో నారాయణ స్కూల్ వద్ద నివాసం ఉన్నటువంటి ఇంటి యజమాని రవి తన కుటుంబంతో కలిసి ఈనెల 2న ఇంటికి తాళం వేసి, స్టేషన్ గొల్లగూడ లోని తన బంధువులు ఇంటికీ వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా.. ఇంట్లోని బీరువాను పగలగొట్టి అందులో ఉన్న కొంత బంగారం ,వెండి,20వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు.రవి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో మొదటి రోజు టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 4 : జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.

అలాగే అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.



## రాజన్న క్షత్రం లో పర్యాటక జోష్.. త్వరలో గుడి చెరువులో బోటింగ్ ప్రారంభం

**భక్తుల కు డబుల్ ధమాకా: గుడి చెరువులో బోటింగ్, నాంపల్లి గుట్ట పై ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు**

**రాజన్న క్షత్రాన్ని పర్యాటక హబ్‌గా మారుస్తాం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక ప్రకటన**

వేములవాడ, వాయిస్ టుడే న్యూస్ జనవరి 04: రాజన్న సిరిసిల్ల జిల్లా దక్షణ కాశీగా విరాజిల్లు తున్న వేములవాడ రాజన్న క్షత్రాన్ని ఆధ్యాత్మికం గానే కాకుండా పర్యాటక పరం గానూ అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందు లో భాగంగా వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గుడి చెరువు లో మరికొద్ది రోజుల్లోనే బోటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించనున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రకటించారు. ?పట్టణం లో నిర్వహించిన ఒక కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, భక్తుల కోరిక మేరకు గుడి చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ బోటింగ్ ప్రారంభం కావడం తో రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా చిన్నారులు, పర్యాటకులు ఆహ్లాదకరమైన అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ?అదేవిధంగా వేముల వాడ సమీపంలోని నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పుణ్యక్షత్రంలో ప్రత్యేక ఆకర్షణగా ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఆధ్యాత్మికతతో పాటు వినోదానికి ప్రాధాన్యతనిస్తూ, వేములవాడను రాష్ట్రం లోనే అత్యుత్తమ పర్యాటక హబ్‌గా మారుస్తామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల పట్ల నియోజకవర్గ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## చిరుమర్తి సర్పంచ్‌ను సన్మానించిన విశ్వబ్రాహ్మణులు

మాడుగులపల్లి జనవరి 4 (వాయిస్ టుడే): మండలంలోని చిరుమర్తి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ కూరెళ్ళ వెంకట చారి నాగమణి దంపతులను మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు రాజ్యాధికారం దిశగా పయనించి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని సుబ్రహ్మణ్య సంఘం కార్పెంటర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అశోక్ చారి ప్రధాన కార్యదర్శి కొప్పోజు వెంకటాచారి యూనియన్ అధ్యక్షులు గా పోటీ చేయుచున్న పర్వతం బ్రహ్మచారి యాదగిరి చారి నారబత్తుల ప్రవీణ్ చారి లు కోరారు. ఈ కార్యక్రమంలో నారా బత్తుల లక్ష్మణాచారి, సల్లోజు చంటి. నాగేంద్ర చారి సైదాచారి శ్రీనివాస్ చారి శివ శంకర చారి తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి శివాలయంలో ప్రత్యేక అభిషేకం, అన్నదానం కార్యక్రమం

**గ్రామ పెద్దలు, యువత, భక్తుల పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయం**



చేవెళ్ల...జనవరి 4(వాయిస్ టుడే)తంగడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన జర్నలిస్ట్ శ్రీపాల్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు.శ్రీపాల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని,గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండడం నా బాధ్యత అని, భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా మరిన్ని అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తానని గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మానవత్వం పెరగాలన్నదే నా లక్ష్యం” అని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్.టి.యు.టి.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ విష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మ




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 4: ఆదివారం న గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మ చే ఎస్.టి.యు.టి.ఎస్. క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ టి యు టి ఎస్ 80 సంవత్సరాల చరిత్ర గల ఉపాధ్యాయ సంఘం అని, నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల సాధనలో జిల్లా కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అని వారు అన్నారు. అలాగే జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు ఏవైనా ఉన్నా, వాటిని నా దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం సాధించడంతో పాటు, భద్రాద్రి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతీ పాఠశాల ఒక ఉత్తమ విద్యాకేంద్రంగా మారాలని, ప్రభుతం ప్రవేశ పెడుతున్న విద్యాసంస్కరణలను సమర్ధవంతంగా అమలు చేయాలని, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో ఎస్.టి.యు. టి.ఎస్. భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన.వెంకట రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి.సుబ్బారావు, మహిళా ఉపాధ్యాయులు శారద, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సంఘాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల సిఐటియు వివిధ కార్మిక సంఘాల ఆఫీస్ నిర్మాణానికై స్థలంతో పాటు రూము కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య సిఐటియు సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు మహిళా కార్మిక సంఘం సభ్యులు సలోని, లక్ష్మ, రమ, శోభ, పద్మ, ఈశ్వరమ్మ, విజయ, ఐలమ్మ, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి, గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు హరి కిషన్ , ఉపాధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , వేగోళం అనిల్ , ప్రసాద్ , కుమార్, శ్రీధర్, శోభన్, రాజు, రవీందర్, బండారి స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

## మంచరామి అభివృద్ధిపై ఎమ్మెల్యేతో చర్చించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మ



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-04 వాయిస్ టుడే: పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మ మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు.మంచరామి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎప్పుడూ అవసరమని, సర్పంచ్ ఉప్పు లక్ష్మ తెలిపారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ వార్డ్ నెంబర్ లు తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం 5 జనవరి 2026



## ఎమ్మెల్యేను కలిసిన విశ్రాంత సూపరింటెండెంట్

మిర్యాలగూడ జనవరి 4 (వాయిస్ టుడే ) నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షస్తూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డిని ఆదివారం పి ఆర్ అండ్ ఆర్డి సూపరింటెండెంట్ పెరుమాళ్ళ కుమారి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె వెంట బూడిద సైదులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రారంభమైన బ్రదర్ జోసెఫ్ తంబి నవదిన ప్రార్థనలు

**దైవసేవకులు బ్రదర్ జోసెఫ్ తంబి' పుస్తకావిష్కరణ**

ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి లో 2026 జనవరి 13 నుండి 15 వరకు జరుగు బ్రదర్ జోసెఫ్ తంబి 81 వ వర్ధంతి తిరునాళ్ళు సందర్భముగా జనవరి 4 వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు తంబి సమాధి వద్ద ఫాదర్లు, కన్యాస్త్రీలు, బ్రదర్లు, గుడి పెద్దలు, సంఘస్తులందరి సమక్షంలో రెవ.ఫాదర్.బి.సురేష్ బాబు ఎంఎస్ఎఫ్ఎస్, ప్రొవిన్సియల్ (విశాఖపట్నం) పతాకావిష్కరణ చేసి నవదిన ప్రార్థనలు ప్రారంభించారు. నవదిన ప్రార్థనలలో మొదటిరోజు ఫాదర్.బి. సురేష్ బాబు ప్రసంగిస్తూ దేవుని ప్రేమ గురించి మాట్లాడుతూ దేవుడు ఈ లోకాన్ని ఎంతో ప్రేమించాడని, మానవులను రక్షంచడానికి ఈ లోకానికి వచ్చారని, మనమందరం దేవుని ప్రేమ కలిగి వుండాలని, తంబి కూడా దేవుని ప్రేమకలిగి జీవించాడని, మనలని ప్రేమించి ప్రార్థించిన ప్రతి ఒక్కరికి ఆయన మధ్యస్థ ప్రార్ధనల ద్వారా అద్భుతాలు చేస్తున్నాడని, దైవ ప్రేమ కలిగిన తంబి లాంటి వ్యక్తి మన మద్యలో వుండటం మన అదృష్టమన్నారు.

ప్రాన్సిస్కన్ కపూచిన్ సభకు చెందిన ప్రవీణ్ కుమార్ గోపు, ఓఎఫ్ఎం టోపీ. బ్రదర్ జోసెఫ్ తంబి జీవితం ఆధారంగా రచించిన cదైవసేవకులు బ్రదర్ జోసెఫ్ తంబి c అనే పుస్తకాన్ని మేరీమాత కపూచిన్ ప్రావిన్స్ ప్రొవిన్సియల్ ఫాదర్ మరియదాసు ప్రత్తిపాటి ఆవిష్కరించారు. మొదటి రోజు ప్రార్ధనలను లూర్ధునగర్ వాసులు కొనియాడారు. నవదిన ప్రార్ధనలో పుణ్యక్షత్ర రెక్టర్ జోసెఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు, సహాయక గురువులు, ఇతర గురువులు, మఠవాసులు, కన్యా స్త్రీలు, సంఘస్తులు, భక్తులు పాల్గొని తంబి తిరునాళ్ళు ఘనంగా జరగాలని ప్రార్ధనలు చేశారు.ప్రార్ధనల అనంతరం పుణ్యక్షత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు మాట్లాడుతూ దివ్య బలిపూజ సమర్పించిన ఫాదర్ సురేష్ బాబు కి దన్యవాదాలు తేలిపారు. నూతనంగా ఆవిష్కరించిన దైవ సేవకులుబ్రదర్ జోసెఫ్ తంబి పుస్తకం ప్రతి ఒక్కరు చదివి తంబి జీవితాన్ని ఆదర్శం గా తీసుకోని ఆయన అడుగు జాడల్లో నడవాలని, ఆయన సుగుణాలను మన జీవితాలలో కూడా అన్వయించుకోవడానికి ప్రయత్నించాలని సూచించారు. తిరునాళ్లకు కావలసిన అన్ని పర్మిషన్స్ తీసుకున్నామని, . తంబి పండగ అందరి పండుగ అని ప్రతి ఒక్కరు సహృదయం తో సహకరించాలని కోరారు. తదనంతరం దివ్య బలి పూజ సమర్పించిన ఫాదర్ బి సురేష్ బాబు ని సన్మానించారు.

## చట్ట విరుద్ధంగా మట్టి తరలింపు

**రెండు టిప్పర్లు పట్టివేత**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-04 వాయిస్ టుడే: ఆదివారం సాయంత్రం సమయంలో సుల్తానాబాద్ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నటువంటి రెండు టిప్పర్లను సుల్తానాబాద్ పట్టణంలో ఎస్సై చంద్రకుమార్ పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇట్టి మట్టి టిప్పర్లపై పూర్తి విచారణ జరిపి తదుపరి చర్య తీసుకుంటామని, అదే విధంగా ఎవరైనా అక్రమంగా మట్టి గాని ఇసుక తరలించినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది..

## వాకర్స్‌కి జక్కిడి ట్రస్ట్ తరఫున 25 వేల విరాళం

ఎల్బీనగర్ జనవరి 4 (వాయిస్ టుడే ) మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మహావీర్ హరిణ పార్క్ నందు ఆదివారం మహావీర్ హరిణ వనస్థలి వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం జక్కిడి చారిటబుల్ ట్రస్టు తరుపున 25 వేల విరాళం అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ జక్కడి రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా వాకర్స్ ని కలిసి, వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా చేయించిన క్యాలెండర్స్ ను వారికి అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ పెద్దలు, మన్సూరాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షలు పోచబోయిన జగదీష్ యాదవ్ , వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, చుట్టుపక్క కాలనీల నుండి వచ్చిన వాకర్స్, యువత, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం

**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే జనం బాట**

**జాగృతి కి పునాది ఇక్కడ నుంచే**

**తెలంగాణ జాగృతి అధ్యక్షరాలు కల్వకుంట్ల కవిత**



హుజూర్ నగర్ జనవరి04 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ నియోజకవర్గం లో మంత్రి ఉన్న అభివృద్ధి లో వెనుకబడి ఉందని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి వైఫల్యం కనిపిస్తుందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆదివారం సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూపేరుకే 100 పడకల ఆసుపత్రి అయినా సరిపడా వైద్యులు సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వం కృష్ణా జలాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. 30,000 వేల ఎకరాలకు నీరు అందించే మూసి నది గేట్లు ఊడిపోయిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 13వేల ఎకరాల సున్నపు గని నిక్షపాలున్న భూములను కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తెలంగాణ సిద్ధించిన రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ ఇప్పటికీ అలాగే ఉండిపోయింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి ప్రధాన కారణమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు చేరువ కాలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హౌసింగ్ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్నా కూడానేటి వరకు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో ఇళ్లను అందజేయలేదని విమర్శించారు. ఏ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం కమిషన్ల కోసం సిండికేట్ అవుతున్నారని ఆమె ఆరోపించారు అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలలో నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బావితరాల భవిష్యత్తుకు కోసం దీర్ఘకాలిక ఆలోచనలు చేయాలని హితవు పలికారు. తెలంగాణ జాగృతికి హుజూర్ నగర్ కి విడదీయరాని బంధం ఉందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్నగర్ అసెంబ్లీ సీటును కైవసం చేసుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజలకు సుదీర్ఘకాలంగా నిలిచిపోయే పనులను చేయాలని ఆమె అన్నారు 18 కోట్లతో నిర్మాణం చేపడుతున్న నూతన ఎడ్యుకేషన్ దేనికోసం కడుతున్నారని కమిషన్ల కోసమని ఆమె ఆరోపించారు ఉన్న లిఫ్టులను మరమ్మతులు చేయకుండా వాటిని వినియోగంలోకి తేకుండా సగం లిఫ్టులు వృధాగా వదిలేశారని ఆమె అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం జాగృతి బాట పట్టడం జరిగిందని ఆ దిశగానే మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో .జాగృతి రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్,జిల్లా అధ్యక్షరాలు కృష్ణవేణి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుకునూరి గోవర్ధన్,ే ఐఎల్ఎన్ రావు, షరీఫ్, మస్తాన్, రహీమ, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఎల్లేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా..

**కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని**



కాజీపేట, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ నాయకులు, పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ (లడ్డు) కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి పిల్లల భవిష్యత్తు కోసం తన వంతు సహాయం చేస్తానని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట బాపూజీనగర్ 47వ డివిజన్‌కు చెందిన గబ్బెట ఎల్లేష్ (లడ్డు) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని ఆదివారం ఎల్లేష్ నివాసానికి వెళ్లి ఎల్లేష్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అకాల మరణం బాధాకరమని పేర్కొన్న ఆయన పార్టీ తరపున ఎల్లేష్ కుటుంబానికి అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటఅబశ్రీశ్రీర్లు జక్కుల రవీందర్,విజయశ్రీ రజాలి,మాజీ కార్పొరేటర్ అబూబకర్,సీనియర్ నాయకులు పసునూరి మనోహర్,డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్,నాయకులు మైసరాపు సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,దొంగల కుమార్ యాదవ్,గరిగ శివ,బర్ల రాజ్ కుమార్,తమ్మడి మనసా మధు,కొమరవెల్లి రమేష్,తిరుపతి శ్రీనివాస్,నాగ మహేష్,ముసమాక శ్రీనివాస్,ఉమ్మడి రవి,సిలువేరు మల్లికార్జున్,కొమరవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపి మాజీ కార్పొరేటర్‌ల ప్రోద్బలంతో ఓటర్‌ల తారుమారు

**36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి**



కరీంనగర్,జనవరి 04(వాయిస్ టుడే): గడిచిన పదేళ్లలో కరీంనగర్ కార్పొరేషన్ లో కొంతమంది బిజెపి, బిఆర్ఎస్ పాలకవర్గ సభ్యుల ప్రోద్బలంతోనే నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఓటర్ల తారుమారు జరిగిందని మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొదటి సారి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఈ ఎన్నికలలో భాగంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎన్నికల ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే,ఓటమి భయంతో కొంతమంది బిజెపి,బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గ్రామీణ ప్రాంతాలలో తమకు అనుకూలంగా ఉన్నవారిని ఇక్కడ ఓటర్లుగా చూపించడం జరుగుతుందని,అలాగే తమకు బలమైన ప్రత్యర్థులు ఉన్నచోట వారి ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని, ఈ వ్యవహారానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,జిల్లా కలెక్టర్ ను బాధ్యులను చేస్తూ బిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం సరికాదని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో పూర్తి పారదర్శకంగా ఎన్నికలు జరిపిన విషయాన్ని బిజెపి,బిఆర్ఎస్ నేతలు గుర్తించాలని పత్రికా ముఖంగా కోరుతున్నాం అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

కరీంనగర్,జనవరి 04(వాయిస్ టుడే): భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో హంస హస్పిటల్స్,గుడ్ లైఫ్ హస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో బొమ్మ కల్ లోని కృష్ణానగర్ జెండా వద్ద చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్థానిక డివిజన్ ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ముఖ్యంగా వైద్య శిబిరంలో కంటి, దంత,రక్తపరీక్షలు, బీపీ,షుగర్ పరీక్షలను ఉచితంగా చేపట్టి,అవసరమైన మందులను అందించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎలగందుల నందకుమార్ రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి,మాసం గణేశ్,గాలిపల్లి నారాయణ పెద్ది లక్ష్మణ్, శ్రీరాముల శ్రీకాంత్,అరుణ్ శివాలయం, చింతల సతీష్,గంగారపు వంశీ తోడేంగల హరీష్,కాంపెల్లి నందు, గెల్లు అనిల్, జగజీవన్,శివాజీ ,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు: యార్లగడ్డ

## విద్యుత్ చార్జీలు పెంచమన్న ఎన్నికల హామీ అమలు

గన్నవరం : ఎన్నికల హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రజలపై రూ.4,498 కోట్ల విద్యుత్ భారం పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పించారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. 2019- 24 మధ్యకాలంలో ట్రూ అప్ చార్జీలు రూ.4498 కోట్లు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ భారాన్ని ప్రజలపై వేయొద్దని, ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించటం ప్రజలకు మేలు చేసే విషయంగా పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపీఈఆర్సి ఏర్పాటు అయిన 1999 నుండి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలు నమోదు అవుతున్నాయన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీల్లో యూనిట్కు 13 పైసలు తగ్గించిందని తెలియజేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేలకోట్ల ట్రూ అప్ ద్వారాన్ని ప్రజలపై పడకుండా చూడటం చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రమాణస్వీకారం రోజున ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి తన అస్తవ్యస్త విధానాల ద్వారా 5ఏళ్ళ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ. 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. 2019లో మిగులు విద్యుత్ తో ఉన్న రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ ను కొనుగోలు చేసి రూ. 1.29 కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు రూ. 3.50 చొప్పున వసూలు చేయగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకొని యూనిట్కు రూ. 1.50 తగ్గించి ఆక్వా రైతులకు ఊరట కల్పించారని యార్లగడ్డ గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రూ. 5.19 లకు యూనిట్ విద్యుత్ ను కొనుగోలు చేయగా తమ ప్రభుత్వం రూ.4.70 కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు అందించడంతోపాటు బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ. 20 వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ కోతల నుండి ప్రజలను విముక్తి కల్పించడమే కాకుండా విద్యుత్ చార్జీల భారం కూడా పడకుండా తప్పించి రాష్ట్ర ప్రజలకు ఆపద్బాంధవుడిగా మారారని ప్రశంసించారు. ప్రజల సంక్షమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.



**బికేర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం .**

**గన్నవరం సిఐ బి.వి శివ ప్రసాద్.**

బికేఆర్ సేవా సంఘం మరియు అమ్మ చిల్డ్రన్ హోమ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పునస్కరించుకుని పేద మహిళలకు అనాధ బాలలకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గన్నవరం పరిసర ప్రాంతాలలో బి కే ఆర్ సేవా సంఘం చేసిన సేవలు అనిర్వచనీయమైనవని, వృద్ధాశ్రమంతో పాటుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ఈ సంస్థ ఆదర్శవంతంగా నిలుస్తుందని సిఐ శివప్రసాద్ అన్నారు. ముఖ్యంగా కష్ట సమయాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందంజలో ఉండటం అభినందనీయమని ఈ సందర్భంగా బీ కే ఆర్ సేవా సంస్థల చైర్మన్ శ్రీమతి కానూరి శేషు మాధవి ని ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ శ్రీమతి కానూరి శేషు మాధవి మాట్లాడుతూ వృద్ధాశ్రమం తో పాటుగా భవిష్యత్తులో బాలల విద్య, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, పేదరిక నిర్మూలన అంశాలలో పనిచేస్తామని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వహణ ఎంతో కష్టంతో కూడుకున్న పని అని అలాంటి కష్ట సాధ్యమైన పనిని గురుతర బాధ్యతగా స్వీకరించి వృద్ధులకు, అనాధ బాలలకు అనేక సేవలు అందిస్తున్న బికేఆర్ సేవా సంస్థలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ శ్రీ గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ సంకల్పబలం అకుంఠిత దీక్షతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కరోనా లాక్ డౌన్ లో కొన్ని వేల మందికి సహాయ సహకారాలు అందించిన బికేఆర్ సేవలు మరువలేనివని ఆయన అన్నారు. గన్నవరం గ్రామ సర్పంచ్ శ్రీ పాలడుగు నాని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఈరోజు బట్టల పంపిణీ చేయడం ఆనందదాయకమని, పేదల ఇళ్లల్లో సంక్రాంతి ఆనందం నింపుతున్న బీ కే ఆర్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ నాదెండ్ల మోహన్, ప్రియాంక రెడీమేడ్ డ్రెస్సెస్ అధినేత శ్రీమతి లక్ష్మి ప్రియాంక, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు శ్రీ పడమట పాండురంగారావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.